2010 జనవరిలో ఏర్పడిన సూర్యగ్రహణ సమయాన, గ్రహణాల పట్ల ప్రజల్లోవుండే భయాందోళనలను తొలగించి, విజ్ఞాన వికాసాలను పెంచేందుకు చేసిన ప్రయత్నంలో జరిగిన మతఛాందసుల దౌర్జన్యాన్ని, దాడిని కూడా మా.వి.వే. ఎదుర్కొని ప్రజలమెప్పు పొందగలిగింది.

అవతారమూర్తులనే ముసుగుధరించి భక్తులకు ఆధ్యాత్మికాన్ని, మెట్ట వేదాంతాలను ప్రబోధిస్తూ, ఆస్తులకోసం, విలాసాలకోసం భూకబ్జాలకు, కామకలాపాలకు, సాంఘిక విద్రోహ చర్యలకు, దిగజారుతున్న స్వాముల, బాబాల దంబాచారాలను ఎండగట్టింది. 'శాంభవి' అనే ఏడేళ్ళ బాలిక చదువుకు, బాల్యానికీ దూరమై 'దేవతా'మూర్తి కాబోతున్నప్పుడు ఆమె హక్కులకోసం జరిగిన పోరులో మా.వి.వే. కూడ పాలుపంచుకుని విజయం సాధించింది.

బాణామతి, చిల్లంగి, చేతబడి, ప్రయోగం, పెట్టు.... ప్రాంతాన్ని బట్టి పేరు మారినా, ఆ పేరుతో జరిగేదంతా హింసాచారమే, మానవ హక్కుల హననమే. మనరాష్ట్రంలో బాణామతి పేర నెలకు 10-15 కేసులు నమోదవుతూ, 6-8 మంది వరకు హత్యలకు దాడులకు గురవుతున్నారంటే పరిస్థితి, తీవ్రతను అర్థంచేసుకోవచ్చు. అటువంటి బాణామతి నిర్మూలన కోరుతూ భావసారూప్య సంఘాలతో ఏర్పాటయిన 'బాణామతి నిర్మూలన ఐక్యవేదిక'లో మా.వి.వే. ఒక ప్రధాన భాగస్వామిగా నిలిచింది.

ఇలాంటి ప్రజాచైతన్య మానవవాద కార్యక్రమాలతోపాటు, మానవతా క్రియలను కూడా మా.వి.వే. చేపట్టింది. పేద విద్యార్థులకు, అస్వస్థులకు ఆర్థిక సహాయాన్ని అందించింది. ప్రతియేటా రక్తదాన శిబిరాలను ఏర్పాటుచేస్తూ మానవులంతా 'ఏక రక్త బంధువుల'ని చాటుతోంది. మరణానంతరం శరీర, అవయవ దానాల ఆవశ్యకతను కూడా ప్రచారం చేస్తోంది.

మా.వి.వే. చేపడుతున్న కార్యక్రమాల విస్తృతిని, ప్రయోజనాలను మీడియాద్వారా ప్రజలు గుర్తిస్తున్నారు, ప్రోత్సహిస్తున్నారు. కొందరు ఉదారులైన దాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి విరాళాలందిస్తున్నారు. అలాంటి త్యాగమూర్తుల ప్రోత్సాహంతో, తన ఆశయాల వ్యాప్తికోసం 'హ్యూమనిస్ట్ సెంటర్' ను నెలకొల్పేందుకు మా.వి.వే. ప్రయత్నాలు మొదలుపెట్టింది. హైదరాబాద్-విజయవాడ హైవేకు ప్రక్కగా, రామోజీ ఫిల్మిసిటీ, మౌంట్ ఒపేరాల వంటి దర్శనీయ స్థలాలకు అతి చేరువగా, బాటసింగారం గ్రామంలో రూపుదిద్దుకోబోతున్న 'హ్యూమనిస్ట్ సెంటర్', హైద్రాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ పరిధిలోవుంటుంది. ఇది రాష్ట్రంలోని హేతువాద, మానవవాద ప్రచారాలకు కేంద్రంగా మారేందుకు గల అవకాశాల కోసం మా.వి.వే. ప్రయత్నిస్తున్నది.

సమాజంలో ప్రగతిశీల పరిణామాన్ని కోరే మిత్రులారా! ఈ కరపత్ర ఆహ్వానాన్ని అందుకొని, మీరంతా ఈ మహాసభలకు మీమీ కుటుంబ సభ్యులతో, మిత్రులతో సహా విచ్చేయండి. మనందరి మధ్యవున్న భావసమైక్యతను, మైత్రీబంధాన్ని చాటడానికి ఇదే మంచి అవకాశం. మన రాష్ట్ర రాజధాని పరిధిలో తొలిసారిగా ఏర్పాటయ్యే 'హ్యూమనిస్ట్ సెంటర్' ప్రారంభ వేడుకను, మా.వి.వే. 3వ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయటానికి మీ సహాయ సహకారాలను అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

**- రాష్ట్ర మహాసభల నిర్వహణ కమిటీ**

**మానవ వికాస వేదిక**

**తేదీ: 8-11-2010**

---

*వివరాలకు : ఎన్.విక్రమ్ (9394753743), బి.సాంబశివరావు (9490419044)*

*కె.వి.ఆర్. (9390022200), ఎన్.స్వరాజ్యలక్ష్మి (9394579334)*